# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 17 నవంబరు, 2025 | పేజీలు : 06


## దీపాల కాంతులలో త్రికూటాలయం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని నిడిగొండ గ్రామంలో గల త్రికూటాలయంలో ఆదివారం కార్తీక దీపోత్సవంలో భాగంగా కార్తీక శోభను సంతరించుకుంది. నిడిగొండ గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల మహిళలు, ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చి త్రికూటాలయ ప్రాంగణంలో శివనామస్మరణ చేస్తూ కార్తీక దీపాలను వెలిగించడం జరిగింది. దీపాల కాంతులలో త్రికూటాలయం కాంతులీనుతూ వైభవంగా వెలుగొందుతుంది. ఈ కార్యక్రమంలో పూజారులు కృష్ణమాచార్యులు, రాజేష్, భార్గవాచార్యులు, జ్యోతి కిరణ్, జయపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, జ్యోతి కిషోర్, ప్రశాంత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

### మంత్రి వాకిటి శ్రీహరి



**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబొరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థ్యంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) సమర్పించాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**విజయ డెయిరీ ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విజయ డెయిరీ ఔట్ లెట్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విజయ్ డైరీ ఉత్పత్తుల పరిశీలించి, ఉత్పత్తులను మంత్రి కొనుగోలు చేశారు.

## హోరా హోరీగా సాగుతున్న నెట్‌బాల్ పోటీలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని గుర్తూరు ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న నెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు హోరా హోరీగా కొనసాగుతున్నాయి. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా ఆదివారం సెమీ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఖమ్మం, వరంగల్ జట్ల మధ్య మహబూబ్‌నగర్, హైదరాబాద్ జట్ల మధ్య పోటీ హోరా హోరీగా కొనసాగాయి. సెమీ ఫైనల్ పోటీల్లో భాగంగా ఆయా జట్ల క్రీడాకారులను ఎంఈఓ ఎం.బుచ్చయ్య, ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావులు పరిచయం చేసుకున్నారు. అండర్ 19 కేటగిరిలో రాష్ట్రంలోని ఉమ్మడి పది జల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. జట్ల మధ్య హోరా హోరీగా పోటీలు కొనసాగాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల జట్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

లీగ్ దశల్లో పలు పోటీల్లో గెలుపొంది ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జట్లు సెమీ ఫైనల్‌కు దూసుకు వచ్చాయి. సోమవారం వీటిలో గెలుపొందిన రెండు జట్ల నడుమ ఫైనల్ పోరు రసవత్తరంగా సాగనుంది. అదే రోజు విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సమ్మయ్య, కో ఆర్డినేటర్ పివి.రమణ, ఎస్‌జీఎఫ్ఐ సహాయకులు సీహెచ్.ఐలయ్య, ఫిజికల్ డైరెక్టర్లు కొప్పుల శంకర్, కె.ప్రభాకర్, వరప్రసాద్, జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేశ్, చంద్రభాను తదితరులు పాల్గొన్నారు.



### మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు
# మెరుగైన సౌకర్యాలు



### డిసెంబర్ 31 నాటికి పనులన్నీ నాణ్యతతో పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

**ప్రజాపక్షం/గణపురం:** వచ్చే ఏడాది జరుగనున్న మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామం నుండి జంగాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.25 కోట్లతో గాంధీనగర్ (గణపురం మండలం) టు జంగాలపల్లి (ములుగు జిల్లా) పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ గిరిజన మేడారం సమ్మక్క సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతరకు వెళ్లే మార్గాలలో ఎక్కడా రోడ్ల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే సీఎం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఈ మార్గాలల్లో బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ, మరమ్మత్తులు పనులను వేగంగా పూర్తి చేసి, మేడారం జాతర ప్రారంభం నాటికి అన్ని రహదారులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. సదరు కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయకుండా, నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# బహుజన కాలనీలల్లోని సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** వరంగల్ లోని బహుజన కాలనీల్లో ఇండ్లు,రోడ్ల సమస్యలను తూర్పు ఎంఎల్ ఏ పరిష్కరించాలని బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. వరంగల్ పట్టణంలోని తూర్పు నియోజకవర్గంలో ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి కాలనీల్లో పేరుకుపోయిన మౌళిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కుమారస్వామి అన్నారు. వరంగల్ ఎల్ వి ఆర్ నగర్ లో జిల్లా నాయకులు చెలుకల రాజు అధ్యక్షతన జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో జిల్లా సమితి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బిసిలకు విద్య, వైద్యం ఉపాధి, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు అందిస్తామనీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదన్నారు. అసెంబ్లీలో చేసిన చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చడానికి, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయకుండా రిజర్వేషన్ల సమస్యను కోర్టుల చుట్టూ తిప్పుతూ రిజర్వేషన్లు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలను సఫలీకృతం చేస్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో పేరుకుపోయిన పక్కా ఇండ్లు, కాలనీలలోనీ అంతర్గత రోడ్లు, దెబ్బతిన్న మెయిన్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. సుందరీకరణ పేరుతో స్మార్ట్ సిటీలో భాగంగా భద్రకాళి చెరువును ట్యాంక్ బండ్ గా చేసి చుట్టూ కట్టలు వేయడం వలన వర్షాలకు వరద భద్రకాళి చెరువు నుండి మత్తడి ద్వారా బయటకు వెళ్ళవెలసిన నీళ్ళు, దారి లేక ఇటు అండర్ బ్రిడ్జితో పాటు, సంతోష్ మాత టెంపుల్ వరకు వరద పెరిగిపోయి



పోతన నగర్ రామన్నపేట, ఇతర కాలనీల్లోని ఇండ్ల లోకి నీళ్ళు వచ్చి ప్రజలు అన్ని రకాల అవస్థలు పడుతున్నారన్నారు. త్వరలో ఈ సమస్యలపై వీలైనన్ని బస్తీలలో సమగ్ర సర్వే చేసి బస్తీవాసులతో కలిసి మంత్రికి మెమోరాండం ఇచ్చే కార్యక్రమం తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల శ్రీనివాస్, పరికరాల రమేష్, చంద్రశేఖర్, జగదీష్ తదితరులు పాల్గోన్నారు.

## ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సీసీఐ నిబంధనలు సడలించి వెంటనే పత్తి కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ శాఖ సమావేశం చిర్ర కుమారస్వామి అధ్యక్షతన సమావేశం జరుగగా సోమయ్య హాజరై హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం వరి పంటకు ఇవ్వాల్సిన బోనస్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 11వ సుంకాన్ని ఎత్తివేయకుండా ఆంక్షలు విధించకుండా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నరసింగం, వెంకటేష్, అప్సర్, కుమారస్వామి, ఖాదర్, సుధాకర్, అనిల్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్

**ప్రజాపక్షం/గణపురం:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) ఏదులాపురం శ్రీనివాస్ చారి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట లాయర్ రమేష్, జర్నలిస్టులు జాలిగం రాజు, వివేకానంద ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/గణపురం:** ఆదివారం కుందూరుపల్లి ఏఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన గణపురం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు మార్క సాయి గౌడ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు చి మార్క సాయి గౌడ్ దీప్తి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, గణపురం మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, హాఫీజ్, వాజిత్, సాయిరాం, చక్రి, సందీప్, అభి, సోన్ను, నందు, నిఖిల్, వడ్లకొండ రాహుల్, రాకేష్, రాజు మరియు పాల్గొన్నారు.

## పద్మశాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పిట్ట ఉమాదేవి ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని మంజూరు నగర్ ఇల్లంద ప్రెస్ క్లబ్ లో పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. గత కార్యవర్గం ఏర్పడి మూడు



సంవత్సరాలు పూర్తి అవు తున్నందున కొత్త కార్యవర్గంను తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికైన కార్యవర్గం మూడు సంవత్సరాలు పనిచేస్తుందని తెలిపారు.అసోసియేట్ అధ్యక్షులుగా బుర్ర క్రిష్ణ ప్రసాద్, కాటబత్ని ఉమేశ్వరి, ఉపాధ్యక్షులు కుసుమ సుధాకర్, మంచికట్ల శకుంతలదేవి, దుంప రాజు, పేరాల రవి, ప్రధాన కార్యదర్శి, బిట్ల రాజా రవి తేజ, సహాయక కార్యదర్శులుగా కోటేశ్వరరావు, విశ్వనాధం, ప్రకాష్, ఆనంద్, కోటి, కోశాధికారి, వంగ కుమార స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమదాస్ యాదగిరి, రాష్ట్ర ఉప అధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఉద్యోగ సంఘ ప్రతినిధులు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** కొత్తూరు తండాలో ఉద్యోగ సంఘ ప్రతినిధులు గత మూడు రోజుల క్రితం కొత్తూరు గ్రామంలో జాటోతు సోమ్లి మరణించగా అందుకు గాను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం ఉద్యోగ సంఘ ప్రతినిధులు, మండల సబ్ఇన్‌స్పెక్టర్ ఖానాపూర్‌తో వారి కుటుంబానికి అందజేశారు. అదే ఉద్యోగ సంఘ ప్రతినిధులు అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య జగన్ భార్య భూక్య సరిత తీవ్ర అనారోగ్యంతో హస్పటల్‌లో చికిత్స పొందుతుండగా కొత్తూరు తండా ఉద్యోగ సంఘం తరుపున వారికి ఆర్థికసాయంగా రూ.11వేలు అందించారు. ఇలాంటి కార్యక్రమాల్లో గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగ సంఘం తండాలో ప్రతి కుటుంబానికి ఆర్థికపరంగా బియ్యం పరంగా గాని సహాయ సహాకారాలు అందిస్తూ తండా క్షేమం కోసం ఎల్లప్పుడు చేదోడు వాదోడుగా సహకరిస్తూ ఉంటున్నారు. అనంతరం ఉద్యోగ సంఘం ప్రతినిధులు సబ్ ఇన్స్‌స్పెక్టర్ రఘుపతిని సన్మానించారు. సబ్ ఇన్స్‌స్పెక్టర్ రఘుపతి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో గ్రామ క్షేమం కోసం వారికి అందుబాటులో ఉంటూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ఉండాలని, సైబర్ నేరాల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జాటోతు ఫకీర, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు జీవన్, శ్రీను, వీర్య, స్వామి, భాస్కర్, వినోద్, జమ్ము లాల్, కిషన్ లాల్, తండా సభ్యులు పాల్గొన్నారు.

## బిఎన్ రెడ్డి ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆదర్శలను, త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని, సూర్యాపేట జిల్లాను బి యన్ రెడ్డి జిల్లాగా మార్చి, ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు ఆయన పేరుతో నామకరణం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏ ఐ కె ఎఫ్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబు రావు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో ప్రజాసంఘాల సమావేశం యూపిఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈనెల 19న రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రాష్ట్ర ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు మాట్లాడుతూ నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచి వేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాటపటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి



లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగదనులను వారి ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన గురు తరమైన బాధ్యత పాలకులపై ఉందని, కానీ అది విస్మరించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు లేని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా పాఠ్యాంశంలో చేర్చి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూపీఎన్ఎం, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న, వంగల రాగసుధా, ఏఐసిటియు జిల్లా కోశాధికారి మహమ్మద్ మసూక్, రైతు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని కొయ్యడి లత అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని ఓరుగంటి కుమారస్వామి ఆదివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కెజిల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొయ్యడి వెంకటేశ్వర్లు, కొయ్యడి ఉప్పలయ్య, మద్దికాల శ్రీను, కొయ్యడి వినోద్, కన్నె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు ఘనస్వాగతం పలికిన కళ్లెం శైలజ రమేష్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని చిన్న రాంచర్ల గ్రామంలో తెలంగాణ అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణలో భాగంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల యువజన నాయకులు కళ్లెం శైలజ రమేష్ ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణలో చిన్నరామన్‌చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనెముంతల బాపుగౌడ్, డీలర్ మగలపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాదగిరి, కృష్ణమూర్తి, రవి, భాగ్య, యవల్ల భాగ్య, పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** వెంకటేశ్వరపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన మంద వెంకన్న కుటుంబ సభ్యులను పదో తరగతి విద్యార్థులు రూ. 8000 ఆర్థికసాయం అందచేశారు. గ్రామంలోని మిత్రులు రూ. 5000 అందచేశారు. ఈ కార్యక్రమం మంద యాకూబ్‌రెడ్డి, కాయిత వెంకన్న, కొనుకటి నర్సిరెడ్డి, ఏసిరెడ్డి మోహన్‌రెడ్డి, కొనుకటి మహేందర్, గొట్టం రాజు, ఆరెల్లి ఉప్పలయ్య, ఆబోతు చేరాలు, మడిపెద్ది వెంకన్న, ఏసీరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్‌గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్‌స్వప్న వివాహం జరుగగా ఆ వివాహానికి టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ లక్ష్మి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు సజ్జన్ నాయక్, రామచంద్ర నాయక్, నరసయ్య, యాద, రవీందర్, నిఖిల్, శ్రీను, భాస్కర్, యాకన్న, నరసింహ, వెంకన్న, యాకన్న, హరీష్, తదితరులున్నారు.

## పెయింటర్ కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన తోటి పెయింటర్ గాయాల సతీష్ ఇటీవల మృతిచెందడంతో శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి మండల పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు సురేష్, ప్రశాంత్, మల్లేష్, రవి, పరుశరాములు, కుమార్, హరీష్, అశోక్, కృష్ణ, ఎల్లేష్, మహేష్, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌ను డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసిన కెసిఆర్

### ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



**ప్రజాపక్షం/హనుమకొండ :** త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో అధికారం చేపట్టిన కెసిఆర్ వరంగల్ మహా నగరాన్ని డల్లాస్ చేస్తానని నమ్మబలికి ఖల్లాస్ చేసి జిల్లాను అన్ని విధాల విధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం బాలసముద్రంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా చేసి వరంగల్ జిల్లాతో పాటు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి దూరం చేసి ప్రజలను రాజకీయంగా, సామాజికంగా అనైక్యతకు గురి చేసి ధ్వంసం చేశారని తీవ్రంగా ధ్వజమెత్తారు. 1300 సంవత్సరాల చారిత్రక నేపథ్యం, 10 వేల మందికి ఉద్యోగం కల్పించిన ఆజంజాహి మిల్లు, 10 వేల మంది పేద మహిళలకు ఉపాధి కల్పించిన బీడీ పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆసియాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ఉద్యమ సారథ్యం కలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాను రాజకీయ, ఆర్థిక, కాంట్రాక్టు వ్యాపార స్వప్రయోజనాల కొరకు ముక్కలు చెక్కలు చేసి, జైలు భూములను తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులు వరంగల్ ప్రజల నెత్తిన మోపి అభివృద్ధిని అడ్డుకున్న గత పాలనలో దగా పడిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది మంది శాసనసభ్యులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంఘాని మల్లేశ్వర్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు సమ్మయ్య, అధ్యాపకులు వీరమల్ల బాబురావు, శ్రీధర్ల ధర్మేంద్ర, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి ఉద్యమించాలి

### వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమరు వీరుల స్థూపం వరకు రాష్ట్ర బిసి జెఎసి పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బిసి జైఎసి చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన పక్కన పెట్టి పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయటపడిందని అన్నారు. 42శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. బిసి జెఎసి నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరిగౌడ్, షైన్‌కుమార్ యాదవ్, డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరేగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, ఐలి చంద్రమౌళి, వల్లల జగన్, పెరుమాండ్ల అనిల్, తుపాకుల రవి పంజల మధు, కోలా ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్ పాల్గొన్నారు.

## భారతమ్మ కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకురాలు గిద్దె భారతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బాధితురాలిని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జినుగు అనిమిరెడ్డి, నాగపూరి రాంబాబు, బీఆర్ఎస్ మంల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, కుందూరు యాదగిరిరెడ్డి, కృష్ణమూర్తి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, సంకినేని ఎల్లస్వామి, చందురాం, చిలువేరు సాయిగౌడ్, చందు లక్ష్మణ్, ఉపేందర్‌రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో విద్యాధరి స్కూల్ విద్యార్థుల సత్తా

### అభినందనలు తెలిపిన పాఠశాల యజమాన్యం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస, పోటీల్లో విద్యాధరి స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం భారతీ విద్యా భవన్ స్కూల్లో నిర్వహించిన హనుమకొండ జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలను హడుప్సా ఆధ్వర్యంలో నిర్వహించగా 21 పాఠశాలల నుండి 105 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వారిలో విద్యాధరి స్కూలుకు చెందిన ఐదుగురు విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అందులో ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి ముగ్గురు విజేతలుగా నిలిచారు. వారిలో తెలుగు వ్యాసరచన పోటీల్లో పదవ తరగతికి చెందిన పులికంటి ఆశ్రీక ప్రథమ స్థానం, ఇంగ్లీష్ స్పీచ్ లో అద్వితేయ ప్రథమ స్థానం, తెలుగు స్పీచ్ లో నైన్త్ క్లాస్ స్టూడెంట్ నిత్య ద్వితీయ స్థానంలో బహుమతి గెలుచుకున్నారు. వీరందరికీ హడుప్సా జిల్లా అధ్యక్షులు తక్కళ్లపల్లి బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు లింగారావు, తెలుగు భాష ఉపాధ్యాయులు రవికుమార్, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ మాణిక్యరావు చేతుల మీదుగా బహుమతులు, మెమెంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శంకర్, జనార్ధన్, రామారావు, వెంకటరమణ, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సతీష్, నితిన్ పాల్గొన్నారు.

## దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం

### బిఆర్ఎస్ పార్టీ మండలయూత్ ఇన్‌చార్జ్ ఇట్టబోయిన సంపత్

**ప్రజాపక్షం/వేలేరు :** నేటియువతకు క్రీడలు జీవితంలో స్థిరపడడానికి క్రీడా కోటాలో కూడా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అలాగే క్రీడలు శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,సమాజంలో మంచిగుర్తింపునుకూడా ఇస్తుందని బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండలయూత్ ఇంచార్జ్ ఇట్టబోయిన సంపత్ అన్నారు.ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమికపాఠశాల ప్రాంగణంలో స్థానిక క్రికెట్ యూత్ అసోషియేషన్‌కు చెందిన 15 మంది క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు.ఈసంధర్భంగా సంపత్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి క్రీడాకోటలో జీవితంలో స్థిరడవచ్చునని క్రీడలలో గెలుపొంది గ్రామానికి,కన్న తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు క్రీడాకారులకు ఎల్లవేలలా తమవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలయూత్ ఇంచార్జ్ ఇట్టబోయిన సంపత్, బిఆర్ఎస్ గ్రామకన్వీనర్ సూత్రపు సంపత్, మండలమైనారిటీ సెల్ నాయకుడు ఎడి ఫరూక్,సీనియర్ నాయకులు కొయ్యడ వెంకటస్వామి, మండలయూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం ప్రభాకర్,గజ్జెల్లి ప్రసాద్,కొయ్యడ చిరంజీవి, జెట్టి రాజు,గూడూరి సురేందర్ పాల్గొన్నారు.



## పల్లె దవాఖానకు ఫర్నీచర్ అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్ గ్రామంలోని పల్లె దవాఖాన సిబ్బంది వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 కుర్చీలు, ర్చీలు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాగపూరి రాంబాబు, మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, కుందూరు యాదగిరిరెడ్డి, కృష్ణమూర్తి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, సంకినేని ఎల్లస్వామి, చందురాం, చిలువేరు సాయిగౌడ్, చందు లక్ష్మణ్, ఉపేందర్‌రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ఐ సాయిబాబాకు ఘన సన్మానం

**ప్రజా పక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట ఏస్సై సాయి బాబు జన్మదిన వేడుకల సందర్భంగా అదివారం కాంగ్రెస్ పార్టీ నాయకలు స్థానిక పోలీస్టేషన్‌లో శాలువ కప్పి ఘనంగా సన్మానించి స్వీట్ మీఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నరుకుడు వెంకటయ్య,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు ఎద్దు రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.



## సహకార గ్రామీణ పరపతి సంఘంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో ప్రతి సంవత్సరం 14 నవంబర్ నుండి 20 నవంబర్ వరకు జరుపు కొను సహకార వారోత్సవాల్లో భాగంగా ఆదివారంసహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం" ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ అను అంశములపై వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అతిథులుగా ఎల్ యాకుబ్ ప్రిన్సిపాల్ సహకార శిక్షణ కేంద్రం వరంగల్, నాగనారాయణ అసిస్టెంట్ రిజిస్టర్ లెక్చరర్ సహకార శిక్షణ కేంద్రం వరంగల్,అఫ్జల్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి.సి.ఓ ఆఫీస్ హనుమకొండ, సంఘ జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘ కార్యవర్గ సభ్యులు, అడహక్ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

**ప్రజాపక్షం/గణపురం :** సీనియర్ జర్నలిస్టు కవి రచయిత దివంగత ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మోరంచపల్లి విజయ బాలాజీ గార్డెన్స్‌లో జరగగా ఆదివారం సాయంత్రం మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రాఘవులు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## 69వ ఎస్‌జీఎఫ్ఐ అథ్లెటిక్స్ స్టేట్ పోటీల్లో రజత పతకం

### జాతీయ స్థాయికి ఎంపికైన మల్లారం గ్రామం విద్యార్థిని గరిగే అభినయశ్రీ




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసి గ్రామం, మండలం, జిల్లా పేరును గర్వంగా నిలిపింది. హైదరాబాద్‌లోని వర్ధన స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న అభినయశ్రీ, అండర్ –14 విభాగంలో అద్భుత ప్రతిభతో మెరిసింది. సికింద్రాబాద్‌లో నవంబర్ 14 నుండి 16 వరుకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 69 వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ స్టేట్ చాంపియన్‌షిప్ 202526 లో భాగంగా జరిగిన 200 మీటర్ల పరుగుపోటీలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించింది.

ఈ రాష్ట్ర స్థాయి విజయంతో అభినయశ్రీ డిసెంబర్ 1 నుండి 4 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ నేషనల్స్‌కు అర్హత సాధించింది. అభినయశ్రీ విజయంపై ఆమె కోచ్, వర్ధన స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో కూడా ఆమె మరింత మెరుగైన ప్రదర్శనతో పతకం సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## సిపిఐ శత వసంతాల ముగింపు ఉత్సవాలకు ర్యాలి నిర్వహించండి : పశ్య పద్మ పిలుపు

**ప్రజాపక్షం/మెదక్ :** డిసెంబర్ 26వ తేదీ 2025 రోజున ఖమ్మం పట్టణంలో జరుగబోయే భారత కమ్యూనిస్ట్ పార్టీ శత వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ పిలుపునిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆదివారం సిపిఐ మెదక్ జిల్లా కార్యదర్శి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టిఎం ఖాలేఖ్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో వెల్కం బోర్డు నుండి రామదాస్ చౌరస్తా వరకు రోడ్ షో ర్యాలి నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో జరుగబోయే సీపీఐ ఉత్సవాలలో రైతు సంఘం నాయకులు, కార్మికులు, కర్షకులు, పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్దత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటుందని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వలీ ఉల్లాఖాద్రి, తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి కామ్రేడ్ డి.జి. నరేంద్ర ప్రసాద్, ఎ.ఐ.యస్.ఎఫ్ జిల్లా అధ్యకులు దినాకర్, ఎఐటియుసి నాయకులు అయ్యావారు లక్ష్మణ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## మిత్రుని కుమార్తె వివాహానికి హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**ప్రజాపక్షం /కొండాపూర్ :** చిరకాల మిత్రుని కుమార్తే విహానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య హాజరైనారు. 20 ఏళ్ల క్రితం పక్క పక్క మండలాల్లో ఒకేసారి ఎంపిపిగా ఎన్నికైన డప్పు యాదయ్య కాలే యాదయ్య చిరకాల స్నేహం అపురూపం, ఆత్మీయ మిత్రుడి కుమార్తే వివాహనాకి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇరవై సంవత్సరాల క్రితం పక్క పక్క మండలాల్లో ఒకే సారి ఎంపిపీగా ఎన్నికై ప్రజాసేవలో ముద్ర వేసిన చిరకాల మిత్రులు డప్పు యాదయ్య, కాలే యాదయ్యలు. ఈ సందర్భంగా కాలే యాదయ్యను డప్పు యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో కొండాపూర్ పాత్రికేయులు రాజు, అనంతయ్య,ప్రజాప్రతినిధులు బంధువులు పాల్గొన్నారు.

## నస్తీపూర్‌లో కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం /హత్నుర :** హత్నూర మండలం నస్తీపూర్ గ్రా మంలో నూతనంగ నిర్మించిన కట్టమైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన భా గంగా హోమం, భోనాలు, ఓగ్గు, కథలు, బండ్ల ఊరేగింపు ,అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదే విదంగా కట్టమైసమ్మ విగ్రహం తోపాటు



కాల భైరవ విగ్రహం బొడ్రాయని ప్రతిష్టించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. భాగంగా గ్రామంలోని భక్తులు గ్రామస్థులు స్త్రీలు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.

# లీలా గ్రూప్ ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో లీల గ్రూప్స్ అధినేత డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మీనాక్షి మోహన్ నాయక్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ప్రజల నుండి ఉచిత మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముత్యం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ముత్యంరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల కోసం రామాయంపేట నిజాంపేట మండలాలలో గ్రామ పంచాయతీల వారీగా డాక్టర్ మోహన్ నాయక్ నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. పేద ప్రజల కోసం ముందుకు వచ్చి గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ సేవలు మరువలేనివి అన్నారు. అలాగే డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, మెదక్ నియోజకవర్గంలోని రామయంపేట నిజాంపేట మండలాలలో ఇప్పటివరకు 12 గ్రామ పంచాయతీల పరిధిలో 50 వరకు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నేడు రేపు చల్మెడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. మిగతా గ్రామ పంచాయతీల పరిధిలో కూడా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చల్మెడ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లన్న దేవస్థాన కమిటీ చైర్మన్ బొమ్మన మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ చప్పట నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, తిరుమలనాథ స్వామి ఆలయ డైరెక్టర్లు బాజా రమేష్, చాట్లపల్లి ఎల్లా గౌడ్, కాకి రాజయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగం గౌడ్, భూశిరెడ్డి, అందే స్వామి, గ్రామ కాంగ్రెస్ నాయకులు సంగేపు నారాయణ, బురాని చంద్రకళ, ఆకుల రాజు తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### కాంగ్రెస్ ఏజెంట్‌గా కవిత తీరు

జడ్పీ కోఆప్షన్

మాజీ సభ్యులు మన్సూర్



**ప్రజాపక్షం/శివ్వం-పేట :** కాంగ్రెస్ పార్టీ ఏ జెంట్‌గా కల్వకుంట్ల కవిత తీరు ఉందని జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పుణ్యాన ఎంపీగా, ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా కవిత వ్యవహరిస్తున్నారని అన్నారు. కన్నతల్లిలాంటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని అ న్నా రు. పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కాబట్టే ఇన్ని రోజులు ఓపిక పట్టామని, గతంలో లి క్కర్ కేసులో జైలుకు వెళ్లడంతోనే 2023లో పా ర్టీ అధికారంలో కోల్పోవడం జరిగిందన్నారు. కేసీఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఎక్కడిదని, ఉద్యమగడ్డ మెదక్‌కు వచ్చి కేటీఆర్‌ను, హరీశ్‌రావులపై లేనిపోని విమర్శలు చేయడం మీ చౌకబారుతనానికి నిదర్శనం అన్నారు. కవిత చెప్పినట్టు హరీశ్‌రావుకు 400 ఎకరాల్లో ఫార్మ్‌హౌజ్ ఉందని నిరూపించకపోతే కవితను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడాలని సూచించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కవిత తన గౌరవాన్ని నిలుపుకోవాలి

### బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కవిత తన గౌరవాన్ని నిలుపుకోవాలని, మాజీ మంత్రి హరీశ్‌రావుపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజరమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణలు మండిపడ్డారు. ఆదివారం గూడురులో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజల అభిమానం కలిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు చిప్పల్‌తూర్తిలో 400 ఎకరాల భూములున్నాయని, హరీశ్‌రావు కోసమే ట్రిపుల్‌ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చుతున్నారని మాట్లాడడం అవివేకమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల మీద మాట్లాడాల్సిన కవిత కాంగ్రెస్ నాయకుల చెప్పుడు మాటలు విని హరీశ్‌రావుపై ప్రెస్ మీట్ పెట్టి ఆధారాలు లేని మాటలతో హరీశ్‌రావుపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లోనే స్థానిక కాంగ్రెస్ నాయకుల సూచనలతోనే మాజీ మంత్రి హరీశ్‌రావుపై కల్వకుంట్ల కవిత ఆరోపణలు చేస్తున్నారని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కొంతాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, ఏదుల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ యాది రెడ్డి, కొత్తపేట వెంకటేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటి తోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మణిక్య రెడ్డి, ఆలయ కమిటీ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, సతీష్ గౌడ్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాలా గౌడ్ గత మంగళవారం రోజున కరెంట్ షాక్ తగిలి ఆకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే, ఆదివారం రోజున బిఆర్ఎస్ నాయకులు మెదక్ నియోజకవర్గం ఇంచార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా మేము అండగా ఉండి తీరుస్తామని తెలిపారు. ఎక్కడ ఏ చిన్నపాటి కష్టం ఎవరికైనా వచ్చిన వెంటనే స్పందించి తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తిరుపతిరెడ్డి ప్రజల మన్నన పొందుతున్నారని అన్నారు. అనంతరం నగరం గ్రామంలో ఇటీవల కరెంటు శాఖకు గురై గా యాల పాలైన సురేష్ నాయక్ ను పరమశించి మందుల కొరకు తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. అందే కొండల్ రెడ్డి, మౌరం రాజు, చింతల స్వామి,రెడ్డి సెట్ రవీందర్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య, ఎల్లం యాదవ్, గుమ్మల మైసయ్య,మంగలి నరసింహులు, ఎల్లారెడ్డి, గుమ్మల సిద్ధరాములు శివ (నాని) మంగలి మల్లయ్య, ఎండి అబ్దుల్, కొమ్మట ఎల్లయ్య, మెట్టు లింగం, మెట్టు రాజు, నరేందర్ నాయక్,సుభాష్ నాయక్, పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**ప్రజాపక్షం/కొండపాకః** గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లతో పాటు బీటీ రోడ్ల సౌకర్యాన్ని కల్పిస్తూ కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు.కొండపాక మండలం రాజంపల్లి జప్తి నాచారం నుంచి కొండపాక వరకు వెళ్లే బీటీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నాడు.పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తు అర్హులకు రేషన్ కార్డులు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.రాజంపల్లి చౌరస్తా నుంచి జప్తి నాచారం గ్రామం మీదుగా కొండపాక రైస్ మిల్ వరకు 90 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు ను వేయనున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు సాయి బాబా, మర్పడగ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, ఖమ్మంపల్లి మాజీ ఎంపీటీసీ మల్లేశం, దుద్దెడ మాజీ సర్పంచ్ మహదేవ్, మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చిన్న శ్రీనివాస్, పెరుగు తిరుపతి, అంబటి రాజు, సురేందర్, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో సత్యానారయణ వ్రతం



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** లోక కళ్యాణం కోసం తెలంగాణ బీ సీ మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు అదివారం హుస్నాబాద్ తన క్యాంపు కార్యాలయంలో రమసహిత సత్యానారయణ వ్రత సంకల్ప కార్యక్రమాన్ని పురోహితులు రామక పవన్ శర్మ అధ్వర్యంలో వ్రత కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగా మంత్రి దంపతులు మంజుల ప్రభాకర్ సతీసమేతంగా వ్రత కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సత్యానారయణ కార్యక్రమంలో పట్టణంకు చెందిన మహిళలు, ప్రజలు అధిక సంఖ్యంలోపాల్గోన్నారు. ఈ సందర్బగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడి పంటలతోయ ప్రజలంత సుఖ సంతోషలతో ఉండాలని మస్సుస్పూర్తిగా అకాంక్షించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో దిగ్విజంగా పూర్తి కావాలని అదేవ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులతో పాటు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా చిన్నకొడూరు మండల పరిధిలోని మల్లారం లోని వడ్లల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 లక్షల టన్నుల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంకు 14 వందల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులో ఉన్నందున పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ జేశారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్న ప్రభుత్వం చేతల్లో అమలు చేయడం లేదని ఆరోపించారు. గత యాసంగిలో విక్రయించిన సన్నా వడ్లకు బోనాస్ డబ్బులు 12వందల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయాలని సూచించారు. సిఎం మొక్క జొన్న రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్‌ల పేరిట పత్తి రైతులను అరిగోసపెడుతున్నారని అన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు.

# ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో నేర్చుకున్న విషయాలతోనే ఈ హోదా

## ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ ప్రారంభంలో అడిషనల్ ఎస్పీ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో నేర్చుకున్న విషయాలతోనే ఈ హోదాలో ఉన్నానని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మండల పరిధిలోని మల్లంపేట లో అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ వాలింటరిగా చాలా విషయాలు తెలుసుకోవడానికి ఈ క్యాంప్ ఉపయోగపడుతుంది అని, నేను కూడా ఎన్‌ఎస్‌ఎస్ వాలింటర్ గా 13 క్యాంప్ లలో పాల్గొన్నానని, ఎన్‌ఎస్‌ఎస్ సిఏఎంపి లో నేర్చుకున్న విషయాల వల్లనే ఈ రోజు నీ హోదాలో ఉన్నానని, సామాజిక సేవ ద్వారా విద్యార్థులలో సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, మరియు నైపుణ్యాలను పెంపొందించడం. సేవా భావం తో సమాజానికి మేలు చేయాలని తెలియజేశారు. జాతీయ సమైక్యత, అడ్వెంచర్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. మొదటి రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ విషయాలను సామాజిక అంశాలు అవగాహన తెలుసుకున్నాం అని వివరించారు. ఈ క్యాంప్ వారం రోజులు 50 మంది వాలెంటర్లు ఎన్‌ఎస్‌ఎస్ పిఓ ఇక్కడే బస చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సార శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్ నర్సింలు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.సంతోష్ కుమార్, లెక్చరర్ బి.ప్రవీణ్, అధ్యాపకేతర బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఉపాధ్యాయులకు భారంగా మారిన టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పిఆర్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చేర్యాల రామచంద్రం డిమాండ్ జేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 8వ పిఆర్సి కమిటి యొక్క నిబంధనలు మార్చలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన మెనూను కుగురుకులాల వలె మార్చి అందించాలని అన్నారు. పిఆర్సి రిపోర్టును తెప్పించుకోని వెంటనే ఫిట్మేంట్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# లిక్కర్ స్కాంలో చిక్కి కేసీఆర్‌కు బాధ కలిగించావు

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మాజీ మంత్రి హరీష్ రావుకు రెడ్డిపల్లి లో సెంటు భూమి ఉన్న ప్రజలకు పంచుతామని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణం లోని ఎమ్మెల్యే సునీత రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి హరీష్ రావు కేటీఆర్ పైన లేనిపోని విమర్శలు చేయడం జాగృతి అధ్యక్షురాలు కవితకు తగదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందంటే అందుకు కెసిఆర్ హరీష్ రావు కృషి ఫలితమేనని అటువంటి నాయకుల పైన కవిత విమర్శలు చేయడం తగదన్నారు. 6, వేల సైన్యం లేని జాగృతికి 60 లక్షల సైన్యం ఉన్న బిఆర్ఎస్ పార్టీని విమర్శించడమా అని ఎదేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కవిత మానసిక లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని మానసికంగా దెబ్బతీయడమే కాకుండా ప్రశాంతత లేకుండా చేసిందన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ బిజెపి పార్టీలతో కుమ్మక్కై జాగృతి అధ్యక్షురాలు కవిత బిఆర్ఎస్ పార్టీ పైన విమర్శలు చేస్తుందన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ లపై విమర్శలు చేస్తే కవిత ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, నాయకులు. సంతోష్ ఆంజనేయులు గౌడ్, ఉన్నారు.

# 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి

## కలెక్టరేట్ ఎదుట బిసి జెఎసి న్యాయ సాధన దీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ :** బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట బిసి జేఏసీ ఆద్వర్యంలో న్యాయ సాధన దీక్షను చేపట్టారు. ఈ సంధర్భంగా జేఏసీ నేతలు ఆది మల్లేశం, నాగుల కనుకయ్య, నర్సింగోజు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బిసి సంఘాల నాయకులను, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలలో మొత్తం కాంగ్రెస్ ఎంపిలు 42 శాతం రిజర్వేషన్లు అంశంపై చర్చ జరపాలని, బిల్లు ఆమోదం పొందేలా చూడాలని, రాజ్యాంగం సవరణ చేసి బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి బిల్లుకు చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు అయిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, లేకుంటే బిసి జేఏసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి జాక్ నాయకులు జిఎస్ ఆనంద్, ఉమా మహేశ్వర్, గున్నాల కన్నాంబ, మహేష్, బాబన్న, అంజద్, నల్లగోని శ్రీనివాస్, నితిన్, మహేందర్ ముదిరాజ్, గట్టు సత్యం, బిసి జేఏసీ నాయకులు తదితరులున్నారు.

## అదృశ్యం కేసు

ప్రజాపక్షం/భీమ్‌గల్ :మండలంలోని ఆకులూర్‌కు చెందిన గంగం అనిందర్‌రెడ్డి (29) ఈనెల 3న ఉదయం 11 గంటలకు తన ఇంట్లో నుంచి ఆర్మూర్‌కుబ్యాంకు పని నిమిత్తం వెళుతానని ఇంటి వద్ద తన తండ్రికి చెప్పి వెళ్లాడు. అప్పటి నుండి ఇంటి వరకు రాకపోయేసరికి చుట్టుపక్కల గల గ్రామాల్లో బంధువుల ఇంట్లో వెతికిన దొరనందున తప్పిపోయాడని నిర్ధారించుకుని వేల్పూర్ పోలీస్‌స్టేషన్‌లో తండ్రి చిన్నగంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఘనంగా సార్గమ్మ పండుగ



ప్రజాపక్షం/ఖానాపూర్ :నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గల సార్గమ్మ పెద్ద పండుగను వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పాతిక ఏళ్ల అనంతరం నిర్వహించిన సార్గమ్మ అమ్మవారి ఉత్సవాలలో కూలాల సంఘాలు,భక్తులు,వీడీసీ నాయకులు,సభ్యులు పాల్గొని పెద్ద పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా పోతరాజుల విన్యాసాలు,ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు.అనంతరం ఆనవాయితీగా దాటుడు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



ప్రజాపక్షం/పిట్లం:ద్యుదఘాతంతో గేదె మృతిచెందిన ఘటన పిట్లం మండలంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బుగుడాల సత్యనారాయణ అనే రైతుకు చెందిన పాడి గేదె వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ వద్ద 11 కేవీ కరెంటు వైర్లు కిందకు వంగి ఉండడంతో గేదెకు తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత రైతు పేర్కొన్నాడు. మృతిచెందిన గేదె సుమారుగా 80 వేల రూపాయల విలువ చేసేది ఉందని, విద్యుత్తు శాఖ అధికారులు తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## అంత్యక్రియలకు 10,000 ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మోర్తాడ్:మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీద్, వాళ్ల అమ్మ ఆదివారం రోజు అనారోగ్యంతో మరణించారు. ఆమె అంత్యక్రియల కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్, 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాడు. ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి అందించారు.

## లింబాద్రి గుట్ట మీదుగా బాసర వరకు రహదారి

ప్రజాపక్షం/నిజామాబాద్: ఉత్తరతెలంగాణాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలను కలుపుతూ రహదారి అభివృద్ధి కానుంది. ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, లింబాద్రి గుట్ట మీదుగా బ ఆసర వరకు రహదారి మంజూరైంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన ఆల య కారిడార్‌లో భాగంగా వేములవాడ దేవస్థానం నుంచి లింబాద్రిగుట్ట వరకు వెడల్పుకు సిద్ధం కానుంది. భీమ్‌గల్ మండలంలోని మెండోరా క్రాసింగ్ నుంచి మానాల మీదుగా రుద్రంగి వరకు 17.50 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి 18కోట్ల 20 లక్షలు పల్లికొండ, దేవక్కపేట్ వయా రహత్‌నగర్ మధ్య 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 11 కోట్లు మంజూరయ్యాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్ మాట్లాడుతూ మెండోరా, దేవనపల్లి, కారేపల్లి, రహత్‌నగర్, దేవక్కపేట్, మానాల గ్రామాల ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాయని, ఈ నాలుగు వరసల టెంపుల్ కారిడాల వల్ల మారుమూల గిరిజన ప్రాంతమైన భీమ్‌గల్‌కు రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

నిధులు మంజూరు చేయించిన భీమ్గల్ మండల ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ టిపిసిసిఅధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, సిఎం రేవంత్‌రెడ్డి, సీతక్క, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, మినరల్ కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కు మండల గ్రామప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జీవన సంకల్పంతో ముందుకు సాగాలి

గ్రంథావిష్కర్త ప్రముఖ కవి మేడిచర్ల ప్రభాకర్‌రావు



ప్రజాపక్షం/నిజామాబాద్:జీవన సంకల్పంతో ముందు కు సాగాలని గ్రంథావిష్కర్త ప్రముఖ కవి మేడిచర్ల ప్రభాకర్‌రావు అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ పక్కన గీతాభవన్‌లో శబ్ద తరంగిణి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేర్ల దయానంద్ సభాధ్యక్షతన ప్రముఖ కవి, రచయిత తొగర్ల సురేష్ కలం నుండి జాలువారిన సంకల్పం యాత్ర చరిత్ర గ్రంథాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గీతా భవనం కార్యదర్శి ప్రముఖ సంస్కృత కవి, కీర్తి పురస్కార గ్రహీత మేడిచర్ల ప్రభాకర్‌రావు ఘనంగా ఆవిష్కరించారు. జ్యోతి ప్రకాశం చేసి సరస్వతి గీతాన్ని ఆలపించారు. ప్రముఖ ఆర్ష కవి, వదిక పురోహితులు తిరుమల శ్రీనివాస్ ఆర్య 'ఈశ్వర స్తుతి' ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ప్రముఖ కవి చందన్‌రావు మాట్లాడుతూ మిత్ర పవిత్ర యాత్ర చరిత్రను అక్షరబద్ధం చేసి ఈ సంకల్పాన్ని పాఠక హృదయాలకు అందించారు. గ్రంథావిష్కర్త మేడిచర్ల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ అందరికి సంకల్పలుంటాయి. ప్రముఖ ఇంద్రజాలికుడు వేదాంతం రంగనాథ్ వ్యాఖ్యానంతో మంత్రముగ్ధుల్ని చేశారు. కార్యక్రమంలో సహయాత్రికుడు తిరునగిరి నవనీత్, దంతాల రాజేశ్వర్, లింబాద్రి, లింగం, దయానందం, లక్ష్మణ్, రంగనాథ్, శ్రీహరి, నర్సయ్య, చంద్రశేఖర్, గురువారెడ్డి పాల్గొన్నారు.

## యువ వికాసం నిధులు మంజూరు చేయాలి

ముత్తారం మాజీ వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు



ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేసి వారి అకౌంట్లలో నగదు జమ చేయాలని ముత్తారం మాజీ వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.50 వేల నుండి రూ.4 లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పి రూ.6వేల కోట్లను కేటాయించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు.ఈ పథకానికి రాష్ట్రంలోని నిరుద్యోగులు అర్హులు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తామని రుణాల మంజూరు పత్రాలను అందిస్తామని ప్రభుత్వం తెలిపి ఇంతవరకు వారికి మంజూరు పత్రాలను అందించకపోవడం సరైంది కాదు అన్నారు.ప్రభుత్వం అలస్యం చేయకుండా అర్హులైన లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరాడుగ్రామీణ ప్రాంత యువతి యువకులు ఉద్యోగ ఉపాధి లేక వివిధ పంటల పనులకు వెళ్తున్నారని అన్నారు.

## గంగాధర మండలంలో ప్రతి గ్రామంలో కాషాయజెండా

మాజీ ఎంపిపి, బిజెపి జిల్లా నాయకుడు వాసాల రమేష్

ప్రజాపక్షం/గంగాధర: మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ స్థానాన్ని గెలుచుకుని కాషాయ జెండా ఎగురవేస్తామని మాజీ ఎంపిపి, బిజెపి జిల్లా నాయకుడు వాసాల రమేష్ అన్నారు. గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులున్నారని, ఈ సారి బిజెపి అభ్యర్థులకు గెలుపు అవకాశమివ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోదీ నాయకత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికలలో అధిక సంఖ్యలో అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఎంపి ఎన్నికల్లో బండి సంజయ్‌కుమార్‌కు భారీ మెజార్టీతో గంగాధరలో ప్రజలు ఆశీర్వదించారో అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, మల్యాల వినయ్ సాగర్ , సుద్దాల రవీందర్‌రెడ్డి, పెంచాల రాములు, రేండ్ల శ్రీనివాస్, ఆకుల మనోహర్, మాజీ ఉపసర్పంచ్ మోతె నరసింహారెడ్డి, బొమ్మకంటి రాజిరెడ్డి, గంగాధర రవి, సర్వ శ్రీనివాస్, దయ్యాల ప్రణయ్, విజయేందర్‌రెడ్డి, సత్యనారాయణ, చిందం ఆంజనేయులు, అజయ్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, రేగుల భార్గవ్, పృథ్వీగౌడ్, అనిల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్ర పుల్లారెడ్డి స్మారక సభ గోడప్రతుల విడుదల



ప్రజాపక్షం/నేరడిగొండ:భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా ఈ నెల19వ తేది హైదారాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన స్మారక సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు.ఆదివారం ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఆయన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులతో కలిసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి స్మారక సభ గోడ ప్రతులను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి చంద్ర పుల్లారెడ్డి అని అన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజావ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం లింగన్న,ప్రసాద్,స్వామి,శ్రీనివాస్,రాములు, రాధ,లస్మ,కమల,గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ పరిచయ వేదిక

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక పెన్షనర్స్ సంఘ భవనంలో ఆదివారం జరిగిన తాత్తార శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదిక సంఘ జిల్లా అధ్యక్షుడు వకుళాభరణం మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తోపాటు కరీంనగర్,నిజామాబాద్,మహారాష్ట్ర నుండి వివాహ వేదికకు హాజరయ్యారు.ఈ వివాహ వేదికలో 59 జంటలు నమోదు చేయించుకున్నారు.వీటిలో 9 వధువులు,50 మంది వరుల దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. వివాహ బంధం చాలా పవిత్రమైనదని,జరగాల్సిన సమయం లో జరిపించాలని కోరారు.పిల్లల తల్లిదండ్రులు వారి భవిష్యత్తుతోపాటు బాధ్యతల గురించి కూడా ఆలోచించాలని కోరారు.నిర్మల్ జిల్లాలో సంఘ పటిష్టతో పాటు వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో రాష్ట్ర స్థాయిలో సంఘానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు దాస్యం లింబగిరి,డివిజన్ అధ్యక్షుడు దాస్యం కృష్ణ స్వామి,ప్రధాన కార్యదర్శి అనంతశయనం మనోహర్ స్వామి,ధూప దీప నైవేద్యం ట్రస్ట్ మెంబర్ నారాయణ స్వామి,వకుళాభరణం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం లోని శివాలయం నందు శ్రీ అష్ట నాగ కాలభైరవ సమేత శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పెద్ద కుమారుడు డాక్టర్ సతీష్ పవార్,మేన అల్లుడు శివాజీ పటేల్ పాల్గొని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించడం జరిగింది.ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.అలాగే లోకేశ్వరం ప్రజలతో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలు వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు నాయకులు రాజేష్ బాబు,చిన్నారావు మెండే శ్రీధర్ మాజీ ఎంపీటీసీ జై సాగర్ రావు సాయన్న నయంధర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఆలయాలని దర్శనం చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలోని ముత్యాలమ్మ దేవాలయం,శ్రీ పెద్దపోచమ్మ దేవాలయాల పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఆదివారం రోజు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ కె.రాంకిషన్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ అశోక్,డాక్టర్ యు.సుభాష్ రావు విచ్చేశారు.మాజీ సర్పంచ్ గంగారెడ్డి,నాయకులు సాయిరెడ్డి,కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పునఃనిర్మాణ పనులను నేతలు లాంఛనంగా ప్రారంభించారు.ఈ పుణ్యకార్యంలో నాయకులు,కార్యకర్తలు,విడిసిఇ సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవ ఆశీస్సులు అందుకున్నారు.